జేవురించిన మొహం పైకెత్తి, "ఎక్కడికి? ఇంటికేనా?" అని అడిగాడు.

"ఏమంత తొందర? ఆనందమును భరించలేనంత దుర్బలుడవుగాదే నీవు అనుభవించ వలసినదంతా ముందున్నదోయి! ఇప్పుడే నీరసపడి పోకు"

"ఎలిజా, ఈ ఆనందం చాలునాకు మహాతల్లీ, నన్నిలా బ్రతుకనివ్వు"



"ప్రాధేయపడేవారిని చూస్తే స్త్రీకి పెత్తనంచేయ బుద్ధి అవుతుంది. ఎవరిఇష్టం వారిది. నీకు సంతోషమును ప్రసాదించే పనులు చేయడం నావంతు. వాటివల్ల సుఖము పొందడం నీవంతు. కనుక టీ తీసుకుందాంరా," అని గోపి చేయిపట్టుకుంది.

"చిత్తము చిత్తము. చేయివదలి వేయండి. వస్తాను," అన్నాడు, అతడు.

## 3

ఆ స్వర్గంలో అదినందనోద్యానం, అది "మధురవేణు వీణాగాన మండితం" అది "వికచమందారపుష్ప మరంద గురు ఝరీప్లావితం" అప్సరసలవంటి స్త్రీలున్నారందులో "గోపీ, ఎక్కడ కూర్చుందాం," అన్నది ఎలిజా.

"ఎక్కడయినా సరే."

"అదీ తెలివి. ఎక్కడో కూర్చొని ఇంతకాఫీ గొంతులో పోసుకుంటే సరిపోతుందా? అయితే ఇంతదూరమెందుకూ? ఇంటివద్దే ఆపని పూర్తిచేసుకోవచ్చే!...అదిగో ఆ బల్లదగ్గర చూడు ఆ అమ్మాయి సౌందర్యం. ఆ అమ్మాయి చేతికాఫీ, మిగిలినవాళ్లు ఇచ్చేకాఫీ ఒకేలా గుంటుందా? అక్కడకు పోదాం రా."

గోపి మాట్లాడకుండా ఆమె అడుగుల్లో అడుగులు వేస్తూ వెళ్లాడు ఆ గదిలోని స్త్రీలందరూ తన్ను వింతగా చూస్తున్నట్లు తెలిసికొన్నప్పుడు అతని అడుగులు తడబడ్డాయి. నెమ్మదిగా ఎలిజా ప్రక్కనున్న కుర్చీలోకి జారాడు.

"ఏమి కావాలో చెప్పు," అన్నది ఎలిజా.

"టీ తీసికొని రండి," అన్నాడు గోపి తమను చూస్తూ నిలబడిన ఆ సౌందర్యవతితో.

"మా ఇద్దరికీ బ్రెడ్డూ, బట్టర్ తీసికొని రండి," అన్నది ఎలిజా.

"నాకు అక్కరలేదండీ. ఎవరి ఇష్టము వచ్చింది వారికి తీసికొని రండి."

మారాముచేసే పిల్లవానిని మందలించే తల్లివలె. "గోపీ," అన్నది ఎలిజా.

"పాపం, వారిని బలవంతపెట్టకండి. పురుషులను మనం పువ్వులవలె వాడుకోవాలి! వారు సుకుమారులు," అన్నదా అమ్మాయి గోపీ బిక్కమొహంచూచి.

"మరేమీ పరవాలేదు. జాలి తలచకు. నీకెంతహక్కున్నదో, - బలవంత పెట్టుటకు - నాకంత హక్కున్నది" అన్నది ఎలిజా నవ్వుతూ.

"అదా సంగతి," అని అర్థముచేసుకున్నట్లు నవ్వి బ్రెడ్డుతీసికొని వచ్చుటకు వెళ్లింది.

"గోపీ, చూశావా, ఆ అమ్మాయి సౌందర్యం."

"స్త్రీలకు సౌందర్యం ఉంటుందా? అది ప్రకృతి విరుద్ధం. స్త్రీలల్లో సౌకుమార్యపు నీడలు చూచి సౌందర్యమని భ్రమపడతారు కొందరు. అసలు సౌందర్యం పురుషులదే" అన్నాడు గోపి.

ఆ సమయంలోనే ఆమె చెరొకప్లేటులో బ్రెడ్డు తెచ్చి వారిముందు ఉంచింది. ఎలిజా గోపిని చూస్తూ "చూశారా? వీరేమంటున్నారో. మీరు సౌందర్యవతులు కారట. మీ సౌకుమార్యపు వెలుగునీడలు చూచి కొందరు సౌందర్యమని భ్రమపడుతున్నారట."

గోపినోటిలో ఉంచుకోబోయిన బ్రెడ్డుముక్కను అలా చేత్తో పట్టుకొని నిర్ఘాంతపడి చూశాడు.

"పోనీ లెండి. పురుషులకు అంతవరకయినా తెలిసింది. అసలు సౌందర్యమనేది ఈ ప్రపంచంలో లేదని వాళ్లకింకా

తెలియదు. పాపం! నిన్నగాక మొన్ననేగా వాళ్లు కళ్లు తెరిచింది. అందులో ఈయన మరీ వింతగా ఉన్నాడు" అన్నదా అమాయి.

గోపీ హృదయం చీమలపుట్టవలె గులగులలాడింది. స్వర్గంలో కిలకిల నవ్వులలో, పుష్పాపడివృూతలలో, అప్సరల చేతులలో, ఉన్న మానవునివలె, అశోకవనంలో రాక్షసుల మధ్య గద్దీ రవ్వా సహించలేక విలపిస్తోన్న చిక్కుబడిన కేశముల సీతామ్మవారివలె, సతులమాయలుపన్ని పాలిండ్లు పొంగారించుకొని పై అంచుల్ మోపగ అధరం బాసించిన వరూధిని చేతులలోబడ్డ ప్రవరాఖ్యునివలె, వెతజెందాడు. వాళ్లిద్దరూ అతని అవస్థ మాచి పతివ్రతలను చూచి అపహాస్యము చేసే రసికులవలె నవ్వారు.

౪

టీ త్రాగి ఇద్దరూ బయలుదేరారు. ప్రదర్శనశాలను దాటి కారువైపునకు నడుస్తున్నారు.

"గోపీ ఎట్లాఉన్నది ఈ ప్రదర్శనశాల" అన్నదిఎలిజా.

"నా మొహంలాగున్నది."

"అంత ఆకర్షణీయంగా ఉన్నదా? ఏ వస్తువయినా నీ హృదయాన్ని అంతగా ఆకర్షించడం నేనోర్వలేను గోప్పీ"

'ఎలిజా, నేనాంధ్రుడనని, అవమానం సహించలేనని -

"సహించక ఏమిచేస్తావు?" అని అడిగింది గోపీకి ఎదురుగావచ్చి నిలబడి.

"ఏమిచేస్తానా? ఏమిచేస్తానా? ఇదిగో ఇటుచూడు కంఠమెత్తి. చేతులనుచాచి ఏడుస్తాను"

"గోప్పీ, నాగోప్పీ" అని ఎలిజా అతని తలతన భుజముమీద ఆనుచుకొని, కేశములు సవరిస్తూ, తనసిల్కు చేతిరుమాలుతో కన్నీరు తుడుస్తూ, సముదాయిస్తుంది.


శాస్త్రయుక్తముగా

# సయింటిపిక్ సిల్వరు అనే వెండి పాత్రలు

సయింటిపిక్ సిల్వరు అనే శాస్త్రయుక్తముగా తయారుచేసిన వెండిపాత్రములు

ఎల్లప్పుడున్ను ఛన్నెమార కుండ వెండివలె ప్రకాసించును. ఈపటములో కనపరచియుండు నంబరు ప్రకారం మీకు కావలసిన సామానులకు వ్రాసినచో



ఆ నంబరు ప్రకారం సామానులు పంపుదుము. యిదియుగాక ఈ పటములో లేని సామానులుకు వ్రాసినగాని తయారుచేసి పంపుదుము.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | పన్నీరుచెంబు నగాష్ 10 యించు ఎత్తుగలది | | | 1-కి | 3-0-0 | 9. | పాలులోట | 6 | ,, | ,, | 1-8-0 |
| 2. | నగాష్ గందపుగిన్నె | 4 | ,, | , | 1-8-0 | 10 | రైలుకూజా | 7 | ,, | ,, | 7-8-0 |
| 3. | ,, తట్ట | 10×7 | ,, | ,, | 2-0-0 | 11. | నగాష్ కుంకముడబ్బి | 2 | ,, | ,, | 0-10-0 |
| 4. | కప్పుసాపర్ స్పూన్ జత 1-కి | | ,, | ,, | 1-8-0 | 12 | పూనాకప్పు | 3 | ,, | ,, | 1-4-0 |
| 5. | టి తాగిన్నె | 3½ | ,, | ,, | 1-8-0 | 13. | గుండుచెంబు | 5½ | ,, | ,, | .-0-0 |
| 6. | ముక్కుచెంబు | 3½ | ,, | ,, | 1-4-0 | 14. | మద్రిఆకు రవుండు | 9 | ,, | ,, | 3-4-0 |
| 7. | పాలుచెంబు | 5 | ,, | ,, | 1-8-0 | 15. | అరటిఆకు పాన్సి | 10×౽ | ,, | ,, | 3-0-0 |
| 8. | అయిస్ టంబలరు | 5 | ,, | ,, | 1-8-0 | 16. | బాదాము ఆకు | 7+5 | ,, | ,, | 2-4-0 |

(యించు ఎత్తుగలది 1-కి)

వలయువారికి క్యాటలాగు వుచితముగా పంపుదుము కె. గొాదముని అండు సన్సు 168 చైనాబజారురోడ్, మద్రాసు.